అరుణతార

కథలు సంకలనం:11

# విప్లవంలో మాతృత్వం

మరికొన్ని కథలు • 1988



తొలి ప్రచురణ : జనవరి, 2016

ముఖచిత్రం : రాజు ఈపూరి

*ప్రచురణ*
**చరిత**
12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9866559867

*ప్రతులకు*
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.
మైత్రి బుక్‌హౌస్, విజయవాడ.

***వెల రూ. 30/-***

*ముద్రణ*
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.

# కథల సూచిక...


| | | | |
|---|---|---|---|
| 1. | విప్లవంలో మాతృత్వం | – అజ్ఞాత సూరీడు | 7 |
| 2. | తేనెటీగలు | – కొమురం భీం చుదూర్ | 12 |
| 3. | ఇల్లు | – బి.ఎస్.రాములు | 32 |
| 4. | కొత్త రుతువు | – ఉషా.ఎస్.డానీ | 49 |
| 5. | రివాజు | – ఎ.అప్పల్నాయుడు | 57 |
| 6. | నేరస్థులు | – జి.కళ్యాణరావు | 67 |
| 7. | త్యాగం | – వి.చెంచయ్య | 73 |
| 8. | అమీబా | – అమర్‌జ్యోతి | 76 |
| 9. | పొత్తిళ్ళలో ప్రజాసైన్యం | – బాండే | 81 |
| 10. | కరువు దొంగలు | – మదార్ | 90 |

# విప్లవంలో మాతృత్వం

అజ్ఞాత సూరీడు*

ఓ చిన్న గదిలో మేం ముగ్గురం కూర్చుని వున్నాం. కావటాన్కి శీతాకాలమే అయినా మేం చర్చిస్తున్న విషయం, వాళ్ళు నిర్ణయం తీసుకోవాల్సిన విషయం, చాలా కష్టతరమైందికనక, గదిలో వాతావరణం వేడెక్కి వుందని చెప్పక తప్పదు. అప్పటికి రెండుగంటలుపైగా ఆ చర్చ జరుగుతోంది. నేను వివరిస్తున్నాను, వాళ్ళు ప్రశ్నిస్తున్నారు, ఇదీ వరస. ఇంక ఆ చర్చ మరింతసేపు కొనసాగించి ప్రయోజనంలేదని నాకూ తెలుస్తోంది, వాళ్ళూ అదే అభిప్రాయంతో ఉన్నట్లుకూడా వాళ్ళ ముఖకవళికలనుబట్టి నాకు అర్థం అవుతోంది. అందుకే–

"సరే! ఆలోచించండి. పూర్తికాలం పనిచేసే విప్లవకారులు బిడ్డల్ని కనటం, విప్లవోద్యమంలో వారికి ఆటంకం కల్గించేందుకు దోహదపడ్తుంది అనేదే పార్టీ అభిప్రాయం. అందుకే బిడ్డల్ని కనకండి అని పార్టీ తన కార్యకర్తలకు సలహా ఇస్తుంది. దాన్ని ఆచరించటమా? మానటమా? అన్నది కార్యకర్తల చైతన్యానికే పార్టీ వదిలేస్తుంది. పార్టీ చెప్పినాకూడా బిడ్డను కనదలిస్తే, పార్టీకి నీ బిడ్డను భారంకాకుండా చూసుకోవలసిన బాధ్యత నీదే, ఆ బిడ్డ పెంపకం నీకు సమస్యగా మారినప్పుడు, పార్టీ అందుకు బాధ్యత వహించటంలేదని అనే హక్కు నీకుండదని గుర్తుంచుకోవాలి. కనాలనే కోరికను మీరు ఆపుకోలేకపోతే కనండి. ఓ సంవత్సరం

---

* *అజ్ఞాత సూరీడు పేరుతో ఈ కథ రాసింది – నెమలూరి భాస్కరరావు*

పెంచుకుని, ఆ తర్వాత ఆ బిడ్డను ఎవరికైనా ఇచ్చెయ్యండి– అలా చెయ్యటం కష్టం అనుకుంటే కనకుండా వుండండి. కనదలిస్తే మీకు అలవాటుపడక ముందే బిడ్డను వదులుకునేదానికి సిద్ధంకండి. ఇంతకుమించి నేను చెప్పేది ఏమీలేదు. ఆలోచించి నిర్ణయం మీరే తీసుకోండి" అంటూ ముగించాను నేను.

ఆ యువ దంపతులిద్దరూ మౌనంగా తలలు దించుకునే నేను చెప్పింది విన్నారు. ఎంత కష్టం వాళ్ళకు! వర్గపోరాటపు క్రూరత్వం, ఈ దేశపు యువతీ యువకుల్ని ఎన్నింటినో వదులుకోమని డిమాండు చేస్తోంది. కొంత వదులుకోకుండా అంతా సాధించటం ఎన్నటికీ సాధ్యంకాదు. వర్గసమాజం కనక, అన్నింటినీ వదులుకోవటాన్కి సిద్ధపడి వచ్చేవారిలో కూడా, కొన్ని పరిమితులుండటం ఆశ్చర్యం కాదు. చావటాన్కి ఏ మాత్రం జంకని విప్లవకారులు సైతం, కొన్ని చిన్నచిన్న విషయాలను వదులుకోలేకపోవటం, సామాజిక అసమానతల ప్రతిఫలనం, పార్టీమీద కూడా ఉండటంలో భాగంగానే అర్థం చేసుకోవాలి.

"సరే! మా తర్వాత మా రక్తంకూడా విప్లవంలో కొనసాగాలనే మా వాంఛ స్వార్థపూరితమైంది కాదనుకుంటున్నాం, కాకపోతే మా వాంఛ పార్టీ పనికి కొన్ని ఇబ్బందులు కలిగించవచ్చు. దాన్ని నేను కాదనటం లేదు, కనాలా వద్దా అనేది మా చైతన్యానికే పార్టీ వదిలెయ్యటం, దాని మానవతా చైతన్యాన్ని సూచించేదిగానే ఉందని భావిస్తున్నాను. ఇబ్బందులు తెలిసీ కనాలనే వాంఛను ఆమె నేనుకూడా వదులుకోలేకుండా వున్నాం. అందుకని ఓ బిడ్డను కంటాం. మీరు చెప్పినట్లే ఓ అయిదారు నెలలు పెంచి, తర్వాత ఎవరికైనా ఇచ్చేస్తాం, కొంతేనా సంతృప్తి దొరకుతుంది కదా" అన్నాడు ఆ యువ కామ్రేడ్. తన అభిప్రాయమూ అదే అన్నట్లు ఆమె మౌనంగా ఉండిపోయింది.

కొండంత భారం దించుకున్నట్లున్నాయి వారి ముఖాలు, ఎంత కాలంగా ఈ సంఘర్షణతో నలిగిపోతున్నారో మరి! సున్నితమైన ఇలాంటి విషయాలు చైతన్యం పెంచటంద్వారా పరిష్కరించాలే తప్ప, క్రమశిక్షణలో భాగంగా పరిష్కరింప బూనుకోరాదనేదే పార్టీ వైఖరి. అంటే నిరోధించటాన్కి చెయ్యాల్సిన ప్రయత్నాలన్నీ చెయ్యాలనేకానీ, ప్రయత్నలోపం ఉండాలని అర్థం చేసుకోకూడదు.

"అలాగే కానివ్వండి, కానీ ఒక చిన్న సంఘటన చెపుతాను. అది విన్నాక మరోసారి ఆలోచించండి" అంటూ ప్రారంభించాను. వాళ్ళిద్దరూ శ్రద్ధగానూ, ఆందోళనగానూ వినసాగారు.

# తేనెటీగలు

*కొమురం భీం చుడూర్**

రేపు అక్షయ సంక్రాంతి, చలికాలం. అలా చూస్తుండగానే పొద్దు గుంకింది. చతుర్దశి వెన్నెల మెల్లిమెల్లిగా పౌర్ణమి వెన్నెలగా విచ్చుకుంటూ వాకిళ్ళలో పరుచుకుంటోంది.

కరుణాకర్‌కు రేపటి పండుగ చక్రాల (సకినాలు), అప్పాలతో సహా మృష్టాన్న భోజనం ఈరోజే దొరికినట్టుగా వుంది. భుక్తాయాసం లాగా హుందాగా అడుగులో అడుగువేస్తూ నడుస్తున్నాడు. పొగాకు (తంబాకు) నలిచి దవడకు ఒకమూలన నెట్టి రసాన్ని ఆనందంగా గ్రోలుతున్నట్టుగా వుంది. అప్పుడప్పుడు నోట్లో నీళ్ళెక్కువై తుపుక్కు తుపుక్కున ఉమ్ముతున్నాడు. నిండా చుట్టుకున్న మఫ్లర్ కొసలు అటుయిటు ఊగుతున్నాయి. అతని చేతిలో ఆ ప్యాకెటు అతనితోపాటు ఓ మినీ మెడికల్ షాపు నడుస్తున్నట్టుగా వుంది. అతని కళ్ళుమాత్రం అలవోకగా అటుయిటు చూస్తున్నాయి. ఆ యింటికేసి తాపీగా నడుస్తున్నాడు.

వాతావరణం బాగా చలిగావుంది. చెవులనిండా కప్పుకున్నా చలి వణికిస్తూ వుంది. పిల్లలు తలనిండా గుడ్డలు చుట్టుకొని అమ్మవేసే ముగ్గులకేసి ఆసక్తిగా చూస్తున్నారు. అక్కయ్యలు కళాపి చల్లిన వాకిట్లో పోటీలుపడి ముగ్గులేస్తుంటే పిల్లలు సంతోషంతో చప్పట్లు చరుస్తున్నారు. ఎక్కణ్ణించో సకినాలు, గారెలు

---

* *కొమురం భీం చుడూర్ పేరుతో ఈ కథ రాసింది – బి.ఎస్. రాములు*

కాలుస్తున్న కమ్మని వాసన వీధివీధంతా వ్యాపిస్తోంది. పండగ రేపయినా పనులన్నీ యివాళే పూర్తిచేసుకుంటున్నట్టున్నారు. వీధులన్నీ కళాకాంతులు వెదజల్లడానికి హడావిడి పడుతున్నాయి.

ఆ యింట్లో ఏ అలికిడీ లేదు. ఉండి ఉండి మూలుగు వినిపిస్తోంది. ఇవేవీ అతనికి పట్టినట్టు లేదు. మంచంలోంచి అందరినీ పేరుపేరునా పలవరిస్తున్నాడు. అగి అగి వినిపిస్తున్నాయి.

"సారవ్వా..చిట్టీ ...లచ్చవ్వా... అన్నా...వదినా... మీ అందరికీ అన్యాయం చేసిపోతున్నాను..చిట్టీ! నాన్నేడని ఏడుస్తూ రోజూ అమ్మని ఏడ్పించబోకు. అమ్మ చెప్పినట్టు బుద్ధిగా నడుచుకుంటావు కదూ... సారవ్వా... నీ జీవితమంతా కష్టాలే... నిన్ను ఏనాడు సుఖపెట్టానని? నాకోసం నువ్వు ఎన్నో కష్టాలపాలయ్యావు ... మేనబావనే చేసుకుంటానని పట్టుబట్టిన నీకు ఏం మిగిల్చాను? కష్టాలూ కన్నీళ్ళూ తప్ప... ఇంత అకస్మాత్తుగా మిమ్ముల్నందర్నీ వదిలేసి వెళ్ళిపోతున్నందుకు మన్నిస్తారుకదూ..."

అలా ఎంతసేపట్నించి పలవరిస్తున్నాడో తెలియదు. రాత్రి ఎనిమిది కావస్తోంది. కరుణాకర్ తలుపు తీసేసరికి యింకా పలవరిస్తూనే వున్నాడు.

కరుణాకర్‌కు అది కలతనిద్రో సంధి ఆలాపనో తెలియలేదు. గాభరా పడిపోయాడు. ఇక్కడే చచ్చిపోతే? ఇంకేమైనా జరిగితే...? తాను యిక్కడే చిక్కుపడిపోతే ఏమిటి చేయడం? అనే ఆలోచన రావడంతో మరింత కలవరపడి పోయాడు. అతడి నొసటిపై చెయ్యివేసి చూశాడు. ఒళ్ళు తడిమి చూశాడు.

జ్వరంతో అతడి ఒళ్ళు సలసల కాగుతోంది. రెండు పక్కదుప్పట్లు బిగదీసుకుని కప్పుకున్నా గజగజ వణుకుతోంది శరీరం.

మెల్లిగా పక్క దుప్పటిని తొలగించి చూశాడు కరుణాకర్. అంత చలిలోనూ అతడి ఒళ్ళంతా చెమటలు పడ్తోంది. తెల్లగా ఎర్రగా, వాచిపోయిన పుళ్ళని చూస్తే ఒళ్ళు గగుర్పొడుస్తోంది.

"కామ్రేడ్ ...అన్నా... కామ్రేడ్"..మెల్లిగా ఒళ్ళుపట్టి ఊపుతూ లోగొంతుకతో పిలిచాడు కరుణాకర్.

"ఊఁ.." అని కొద్దిగా పక్కకు పొర్లాడేగాని కళ్ళుతెరవలేదు పోషాలు.

తలుపులు ఓరగా వేసి తన ఫ్రెండ్ చంద్రంకోసం ఆదరబాదరగా పరిగెత్తాడు కరుణాకర్. వాళ్ళిద్దరు కల్సి ఏదో కాస్త పరిచయమున్న డాక్టర్ని పిల్చుకొచ్చారు.

# ఇల్లు

*బి. ఎస్. రాములు*

అక్కయ్యా!

ఇంతకాలానికి మేం బతికేవున్నట్టు నీకు జ్ఞాపకం వచ్చిందీ! సంతోషం. మాకు తెల్సు అక్కయ్యా! ఏనాటికైనా మమ్మల్ని నువ్వు గుర్తుచేస్తావని. ఇన్నాళ్ళకు మా యోగక్షేమాలు అడిగావు. విశేషాలు ఎన్నని రాయను? ఒకటా రెండా ఎక్కణ్ణించని మొదలెట్టను?

ఈ మధ్య చాలా గ్రామాల్లో నాలుగయిదుసార్లు పోలీసు జీపు తిరగేసి వెళ్ళింది. ఆ మధ్య చాలాచోట్ల పోలీసు పటేళ్ళకు, పోలీసు ఇన్ఫార్మర్లకు దేహశుద్ధి జరిగిన్నించి వీళ్ళపని మరీ కష్టమైపోయింది. ఇన్ఫర్మేషన్ అందించేవారే కరువయిపోయారు కాబోలు, ఫర్ ఎగ్జాంపుల్ ఒక విలేజిని తీసుకుని చెప్తాను.

ఆ వూళ్ళో కుంటి ఎల్లయ్య సారా అమ్ముతాడు. కాని సారా కాంట్రాక్టర్ కాదు. గౌడ కులస్థుడు. తాడిచెట్టుమీంచి జారిపడ్డాక డాక్టర్లు ఒకకాలు తీసేశారు. సంగం యిలా ఉపాధి కల్పించి ఆ కాలు అమర్చింది. సారాని కాంట్రాక్టర్లు నిర్ణయించిన ధరకే ఏ వూళ్ళో అయినా అమ్మేది. అమ్మేవాళ్ళకు లీటరుకు రూపాయి అని కమీషన్ యిస్తారు. జీతం పెట్టుకుంటే ఖర్చూ బరువు బాధ్యతలు ఎక్కువ అని వాళ్ళు ఈ పద్ధతి ప్రవేశపెట్టారు. కాగా సారా ధర తగ్గాలని పోరాటం చేస్తున్న క్రమంలో వాళ్ళ ఇన్ఫార్మర్ నగుబోతు వీరయ్యని కూడా వదిలించుకున్నారు. ఎల్లయ్యకు సారా దుకాణం అప్పగిస్తేనే ధర తగ్గించిన సారా అమ్మగలిగేది అని

డిమాండ్ చేసింది సంగం. వాళ్ళ గొంతులో పచ్చివెలక్కాయ పడింది. అయినా ఏం చేయలేమని గ్రహించుకుని ఒప్పేసుకున్నారు. అలా పోలీసులకు ఏజెంటు లేకుండాపోయాడు. పోలీసు జీపుకి మగవాళ్ళెవరూ తారసపడ్డట్టు లేదు. ఇక స్త్రీలు, పిల్లలు, ముసలివాళ్ళని పట్టుకొని ఎవరినని బెదిరించడం? వాళ్ళకి తరువాయి దొరికినట్టులేదు. ఈ సంవత్సరం వర్షాకాలం పూనే ముందు, సమ్మెచేసి పాలేర్ల జీతాలు, కల్పించాల్సిన సౌకర్యాలు, మిగతా కూలీలు పెంచుకున్న విషయంకూడా వాళ్ళకు తెల్సినట్టులేదు. ఓ నాలుగు నెలలకు మా పత్రికల్లో రెండులైన్ల వార్త వచ్చింది. బహుశా దానివల్ల తెలుసుకొని వుంటారు. ఇలా యిక్కడి గ్రామాల్లో శతృవుకూ – ప్రజలకూ మధ్య సమాచార వంతెనలన్నీ ఒక్కొక్కటి తెగిపోతున్నాయి. తెంపిందీ తెగ్గొడుతున్నదీ వాళ్ళే మేం కాదు. వాళ్ళ సమాచార వంతెన తెగిపోవడం అంటే ప్రభుత్వం తన లెజిటిమసీని (శాసనాధిక్య చట్టబద్ధతని) కోల్పోవడం. మైకుండే సభలకు పర్మిషన్ నిరాకరిస్తూ, మైకులేని సభల్ని విచ్ఛిన్నం చేస్తూ వాళ్ళు సాధించింది యిదే. డెయిలీ పేపర్లలో, రేడియోల్లో ఈ వార్తలు రావు, ఇక నీకు ఎలా తెలుస్తాయి! ఇక్కడి పరిస్థితి ఏమిటో వాల్‌పోస్టర్స్ చూసికానీ గ్రహించలేని స్థితి పోలీసులకే వుందాయె. కొన్ని లీగల్ అవకాశాల్ని ఎప్పటికీ యిస్తూనేవుండాలి అని కొందరు ఐ.పి.ఎస్.లూ, వాళ్ళ నాయకులూ ఎందుకు వాదిస్తారో – దాని లోగుట్టు యిదేతప్ప ప్రజలపట్ల ప్రేమ ఉప్పొంగికాదు. అందుకే ఎస్సయి ఆ వూళ్ళో సుంకరి మల్లయ్యనీ, పోలీసు ఏలేల్నీ హెచ్చరిస్తే వాళ్ళేమన్నారో తెల్సా! “అయ్యా! ఈ తెలుగుదేశం పట్వారీలని (కరణాలని) పీకేసిన చేత్తో మమ్మల్నెందుకు పీకేయలేదో అర్థంకావట్లేదు. మీకు పుణ్యం వుంటుంది. మమ్మల్ని పీకేయిస్తే గుళ్ళో టెంకాయ కొడతాం.” ఇక ఎస్సయికి తన ప్రతాపం ఎవరిపైన చూపాలో అర్థంకాలా. రోడ్డంట కన్పించిన వారినల్లా బాది లాఠీ తీట, నోటితీట తీర్చుకున్నాడు. ‘లంజకొడుకుల్లారా సారా బందుపెట్టే వాళ్ళయ్యారా? రెండుమూడు రోజుల్లో మీరంతా తాగకపోతే మీ చర్మం వొలిచేస్తా’ నన్నాడు. తన్నులు తిన్నవాళ్ళు అలాగేనని తల ఊపారు. జీపు అటు కదలగానే మళ్ళీ మామూలే.

ఈనాడు యిక్కడ దేన్లో చూసినా పోలీసులే. జనం కూలీలు పెంచుకుంటే వాళ్ళే. పోట్లాడుకుంటే వాళ్ళే. దొంగలుపడ్డా వాళ్ళే. సభలు పెట్టుకున్నా వాళ్ళే. భూములు లాక్కున్నా వాళ్ళే. ప్రభుత్వాలను ఏర్పరచి చల్లని పాలన యిస్తామనే హామీల్తో ఓట్లు లాక్కుపోయిన నేతలుమాత్రం కలికానిక్కూడా ఇక్కడ కానరారు.

# కొత్త రుతువు

ఉషా. ఎస్. డానీ

"నిజానికి మన కథ ఎప్పుడో మొదలయ్యింది. కనీసం అంతకుముందు రాత్రి అయినా మొదలయి ఉండాలి. అప్పుడు ఆ సంగతి మనకు తెలీదు. మర్నాడు ఉదయం తెలిసింది. అంచేత మర్నాటి ఉదయమే కథ మొదలయ్యింది అనుకుందాం."

ఉపోద్ఘాతం పూర్తిచేసి ఓసారి వెంకట్రత్నం కేసి చూసేడు సర్కిల్ పోతరాజు.

పోతరాజు కుర్చీ వెనక గాంధీగారి పటంకింద కొత్తగా ఓ పులిపటం వేలాడుతోంది. దాన్ని చూసి చిన్నగా నవ్వుకున్నాడు వెంకట్రత్నం.

వెంకట్రత్నం ఆ స్టేషన్‌లోనే సర్కిల్‌గా పన్చేసేడు. రెండేళ్ళ క్రితం ఉద్యోగం అయితే రిటైర్‌మెంట్ ఇచ్చింది కానీ ఆయనమాత్రం స్టేషన్ను వదల్లేక చూరుపట్టుకునే వేళ్ళాడుతున్నాడు; కోర్కెలు తీరకుండా చచ్చినోడిలా!

మామూలుగా అయితే కేసులన్నీ ఛార్జిషీటువరకు రావు. మధ్యలోనే మాయమైపోతుంటాయి. ఎప్పుడయినా, కాస్తంత పెద్దకేసుల్లో ఛార్జిషీటు పెట్టాల్సొస్తే, పెద్దాడుకదా అని వెంకట్రత్నానికి కబురు పెడుతుంటాడు పోతరాజు. ఎంతోకొంత ముడుపులు చెల్లించుకొని సలహాలు లా పాయింట్లు ఉపదేశించుకుంటాడు.

గుక్కెడు నీళ్ళు గొంతులో పోసుకుని మళ్ళీ కథ మొదలెట్టాడు పోతరాజు.

"లేవంగానే ఏ దేభ్యాసి మొఖమో చూడాల్సిన ఖర్మ బేబీకి లేదు. తెల్లారంగానే అద్దంముందు కూర్చొని తన మొహం తానే చూసుకుంటుంది."

ఎప్పట్లానే ఆ రోజు ఉదయాన్నే లేచింది. ఎప్పట్లానే అద్దంముందు చేరిపోయింది. ఎప్పట్లానే తన అందం చూసుకుని మురిసిపోయింది. ఎప్పట్లానే ఏవో విచిత్ర లోకాల్లో తేలిపోయింది.

ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. మెడ బోసిగా అనిపించి ఉలిక్కి పడింది.

రాత్రి వాళ్ళ అంకుల్ పెద్దబ్బాయి సరిగ్గా అక్కడే సుతారంగా ముద్దుపెట్టుకొని 'ఐ లైక్ ఇట్' అన్నాట్ట.

ఆ కుర్రాడా మాటఅన్నది బీర్ మగ్గులాంటి మెడను చూసో, మెడలోని గొలుసును చూసో రాత్రంతా ఆలోచించినా ఈ పిచ్చిపిల్లకు అర్థం కాలేదట.

తెల్లారేసరికి మెడ అయితే ఉందికానీ, మెళ్ళో ఉండాల్సిన గొలుసు కాస్తా మాయమైపోయింది.

క్షణాల్లో బేబీవాళ్ళ మేడంతా అట్టుడికిపోయింది.

నిముషాల్లో ఊరు ఊరంతా అల్లకల్లోలమైపోయింది.

బేబీవాళ్ళ డాడీ ఎస్సయితో మాట్లాడేడు. బేబీవాళ్ళ అన్నయ్య నాతో మాట్లాడేడు. బేబీ డిఎస్పీ ముందు మాట్లాడలేక గొలుసు గుర్తుకు వచ్చి వెక్కి వెక్కి ఏడ్చింది.

పేపర్ వెయిట్‌ను బొంగరంలా తిప్పుతూ 'ఊ' కొడుతున్నాడు వెంకట్రత్నం.

"మేడమ్ , ఐ.మీన్, బేబి తల్లి యస్పీని కాంటాక్టు చేసి మా ఇంటిలోనే యిలా జరిగితే యిక సామాన్యుల సంగతేంటి అని కేకలేసింది. ఆ తల్లి అంతటితో ఊరుకోలేదు. హైదరాబాదులో వాళ్ళ అన్నయ్య ఫోన్ నెంబరు కనుక్కుని చెప్పమంది."

"యస్పీ ఏమైనా టెలిఫోన్స్ డిపార్టుమెంటులో పన్చేస్తున్నాడా? వాళ్ళన్న ఫోన్ నెంబరు వీడికెలా తెలుసుద్దీ?" అడిగేడు వెంకట్రత్నం.

"అదే గురూ అసలు పాయింటు. మేడమ్ వాళ్ళన్న హోం మినిస్ట్రీలో పెద్ద ఆఫీసరట."

"మైగాడ్!"

"అప్పుడే ఏమయ్యింది? అక్కడెక్కడో ఎమ్మెల్యే వీళ్ళకేదో దూరపు చుట్టం అవుతాట్ట. వాడు, రేపోమాపో కాపోళ్ల మంత్రి అయిపోయే జోరులో ఉన్నాట్ట."

"పోతరాజూ! నీ పాపం పండినట్టుందయ్యా!" అన్నాడు వెంకట్రత్నం.

# రివాజు

ఎ. అప్పల్నాయుడు

'జాతిచెప్ప గమనంవూ - జాలారివాళ్ళమూ' పదం పాడుతూ గబగబా వస్తున్నాడు చిన్నోడు. ఎంత తొందరపడ్డా కంబారి (పాలేరు) చిన్నోడు అక్కడికి చేరేసరికి చాలా ఆలస్యమైపోయినట్టుంది. అప్పటికే చెరువులో చాలామంది దిగిపోయారు. పిల్లాజెల్లా ముసలీముతకా అంతా జల్లెడలూ, వలలూ, బుడ్డలూ, ఊజెలూ వగైరా పట్టుకొని చేపల వేటకు చెరువు ఈ కొసనుండి ఆ కొసకు తిరుగాడుతున్నారు. చెరువులో వున్న కాస్తనీరూ మనుషుల తొక్కిడితో బురదలేచి చిక్కగా మడ్డిలా మారిపోయింది.

ఊరిని ఆనుకొని ఉన్న ఆ చెరువులో ఏటా వేసవిరోజు యిలా గ్రామస్థులంతా చేపలు వేటాడుతుంటారు. అందుకు రాత్రే చాటింపు వేశారు. రాత్రి వచ్చిన బావమరిది తెల్లవారే వెళ్ళిపోతానని బయల్దేరబోతే -

"ఉండుండు. చెరువూజుతారు ఈపొద్దు. గత్తం పెరుగుతున్నాను. ఆ ఊజిన టయింకి అట్నుంచి చేపలేటకెల్తాను. సల్దికి ఒంటికి సేపలు తెత్తాను. తినీసెల్దువు వుండు" అని వుంచేశాడు చిన్నోడు.

ఆలస్యమైపోయినందుకు ఆతృతగా ఊజె ముంచుతూ దేవుతున్నాడు చిన్నోడు.

"నువ్వేటింతాలిసిమైపోనావు?" అని అడిగాడు పక్కనే చేపలకై దేవుతున్న పెంటిగాడు.

"గత్తం (పెంట ఎరువు) పెరుగుతన్న్రా, పేపర్ మిల్లు పదకొండు గంటల సైరను కూతేసింది యిప్పేసరికి. ఇంటికొచ్చేసరికి బుగతమ్మ (భూకామందు భార్య)

కావిడిచ్చి ఏటికెల్లి నీళ్ళు తెమ్మన్నాది. నీళ్ళు తెచ్చి ఆవిడగోరికి అమిరిస్సి తెమిలేసరికీ యీ ఏళయింది. యేటో? యేటేనా దొరుకుతాయో లేదో?" అని నిస్పృహ వ్యక్తం చేశాడు చిన్నోడు.

"నీకు దొరక్క పోవడమేమిటి? నీ ఇంటి పేరే చేపల..." నవ్వాడు పెంటిగాడు.

అలా బామ్మరిది వచ్చిన విషయంతో సహా మాట్లాడుకుంటూనే యిద్దరూ ఊజిల్తో దేవుతూ తిరుగుతున్నారు.

"హన్నన్నా... తప్పోనాదిరా! మారుపునాగున్నాది" అన్నాడు చిన్నోడు – రెండు కాళ్ళూ దూరంగా చాచి నిలబడి.

"మారుపే ఏదీ ఎటుకాసి?" దగ్గరకొచ్చి అడిగాడు పెంటిగాడు.

"ఇదిగిటుకాసి జారిపోనాది. ముళ్ళతోటి చెయ్యిమీద పొడిస్సి అటు బుసికీసింది" అని చెయ్యి చూపాడు చిన్నోడు.

అరచేయిమీద ఎర్రగా రక్తం పొడిచి – గీత కన్పిస్తోంది.

"రత్తంవొత్తన్నట్టిగున్నాది" చెయ్యి చూస్తూ నొచ్చుకున్నాడు పెంటిగాడు.

"ఫర్లేదు. బురదల చెయ్యోడితే అదే ఆగిపోతాది" అని చెప్పి బురదలో చేయిముంచాడు చిన్నోడు. మళ్ళీ వేట సాగించారు. వేటాడుతూనే–

"ఔనుగానీ, మీ బామ్మర్దికి పెళ్ళయ్యిందా?" అడిగాడు పెంటిగాడు.

"లేదు. అవలేదు. ఎంతసెప్పినా యిన్డు. ఎప్పుడూ సంగంగింగం అనుకోని తిరుగుతాడు. ఆ సంగమేటి కూడెడతదా గుడ్డెడతదా? సక్కగ పెళ్ళిజేసుకొని సంసారయితే ఎంత బాగున్ను."

"అలగంతావేటి? అతగానికా వూరిల ఎంతపేరున్నాది– నాకు తెల్సు. ఆ మద్దెన మా పెద్దమ్మ కూతుర్ని చేసుకుంటాడేమోనని అడగడం కెళ్ళాంనే. గొప్ప మంచోడు."

"నిజంవేగానీ యితగానికి ఊరందరి గోసెందుకురా? ఇప్పటికే ఎన్ని పత్రాకులు (యిబ్బందులు) పెట్నారనుకున్నవా ఊరి బుగతలు (భూకామందులు) ..."

"అయితే మట్టుగు ఏటయిపోనాది. మొనగాడునాగ నిలబడ్నాడు. అదీ గొప్ప."

చిన్నోడు జాగ్రత్తగా ఊజి నీటిలో ముంచతూ బురదచేత్తో దేవుతున్నాడు. పెంటయ్య చెప్పినవైపు మెల్లిగా నడిచాడు. చిన్నగా ఏదో తగిలింది. గభాల్న ఊజిని (బకెట్ ఆకారంలోవుండే జల్లెడ) బురదలోకి నొక్కి ఊజిలోకి రెండుచేతులూ దూర్చి దేవాడు. అమిరిపోయింది చేప. రెండుచేతుల్తో ఎత్తిపట్టుకున్నాడు. "దొరికిపోనాదిరా..." చిన్నోడి కళ్ళు సంతోషంతో మెరిసాయి.

# నేరస్థులు

జి. కళ్యాణరావు

జీవించడం పాపంకాదు. జీవించాలనుకోవడం నేరంకాదు. జీవితానికి సంబంధించిన ఈ మాటలు మేధావులు అనాల్సిన అవసరం లేదు. మహాత్ములు బోధించాల్సిన విషయం కాదు. దానికోసం ఓ వేదిక తయారుచేసి జనం చప్పట్లమధ్య సుదీర్ఘ ఉపన్యాసాలు దంచాల్సిన పనిలేదు.

మీరు జీవించాలనుకుంటారు. మీ చుట్టూ అనేకమంది జీవించాలనుకుంటారు. అట్టా చేస్తూ మీరు పాపం చెయ్యడంలేదు. నేరం చెయ్యడం లేదు. నేనూ అంతే, నా భర్తా అంతే. కాకపోతే మేము జీవించాలనుకొన్న పద్ధతి వేరు కావచ్చు. అది ఈ ప్రభుత్వాలకు నచ్చకపోవచ్చు. నాకు అటూఇటూ నిలబడ్డ ఈ పోలీసులకు నచ్చకపోవచ్చు. ఇంకొద్ది నిముషాల్లో నా జీవితం మీద తీర్పు యివ్వబోయే జడ్జీకి నచ్చకపోవచ్చు. వీళ్ళకి నచ్చనంత మాత్రాన అది నేరం కాదు. అది పాపం కాదు.

నాకు తెలుసు. నా పేరు వాళ్ళు మూడుసార్లు పిలుస్తారు. మూడోసారి పిల్చినప్పుడు నేను లోపలికెళతాను. అప్పటిదాకా బోన్లో వుండే చుంచెలుక నా కళ్ళముందే పారిపోతుంది. నన్ను మాట్లాడించడానికి వాళ్ళ ప్రయత్నం వాళ్ళు చేస్తారు. నేను మాట్లాడను. మాటలు రాక కాదు, గతమంతా నేను మాట్లాడిన మాటలతో రికార్డయివుంది. ఆ రికార్డంతా ఈ హాల్లో, ఈ పందికొక్కుల అరుపులమధ్య, ఈ ఎలుగుబంట్ల తీర్పుల కోసం మళ్ళీ మళ్ళీ విన్పించలేను.

నేను వీళ్ళకి చాలాసార్లు చెప్పాను. నేను జీవితాన్ని ప్రేమిస్తున్నాను. దాని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Arunatara+Kathalu+Volume+11**

* * *